## పేరు మీరే పెట్టండి

**అనేక పత్రికలు, నవలలు చదివే మీలోని ఊహాశక్తిని ఉపయోగించండి. ఈ కింది కథ చదివి దానికి ఏ పేరు పెడితే బావుం టుందో ఊహించి కింది బాక్సులో మీరే రాయండి.**

ఈ వారం ఈ శీర్షికలో కథల ఎన్నికల గెస్ట్ ఎడిటర్ : శ్రీమతి డి. కామేశ్వరి



చంద్రుడ నిప్పుల్ని కురిపిస్తున్నాడు. సూరీడు. కావ్...కావ్...కావ్ మని అదే పనిగా అరుస్తూ (ఎందుకో) ఎగురుతూ ఉందో కాకి, అది చాలా కోపంగా కూడా ఉంది. అప్పటికి రెండు గంటలకు పైగా కొనసాగుతున్న దాని ప్రయత్నం, గ్రుక్కెడు నీళ్ళు త్రాగాలన్న దానికోరిక ఇలా విఫల మౌతూందేమిటి? కనిపించిన ప్రతి బాన లోనూ రాళ్లు వేసింది నీళ్ల పైకి వస్తాయి గదా అని. చివరికి శ్రమే మిగిలింది గానీ నీళ్లు కనిపించనైనా లేదు. అలసిపోయి ఒక చోట కూల(నీల)బడింది. ఇంతలో తఫ... తఫ... శబ్దంచేస్తూ ఓ బాతులాంటి పక్షి దాని ప్రక్కలోనే వాలింది. కాకి ఆశ్చర్యంగా చూడటం గమనించి. "హల్లో కాకి మామయ్యా! ఏమిటంతలా ఆశ్చర్యపడుతున్నావ్ నేను బాతుపాపనే. ఎంచక్కా ఎగిరేస్తున్నా కదూ! మరేం చెయ్యను? మా పూర్వీకులు ఐతే చెరువుల్లోనూ, సరస్సుల్లోనూ పడవల్లా తేలుతూ ఈత కొట్టే వారట గా? అబ్బ వాళ్ళెంతటి అదృష్టవంతులో కదా! ఏదీ మాతరం వాళ్ళకి ఈత బొత్తిగా రాకపోయె. పోనీ ప్రాక్టీసు చేసుకుందామంటే స్విమ్మింగ్ (పూల్స్) క్లబ్స్ అన్నీ మూతబడ్డాయి, అందుకే మా మమ్మీ ఫ్లైయింగ్ క్లబ్బులో చేర్పించింది నన్ను. ఈ హైద్రాబాద్‌లో మనుషులు త్రాగటానికే నీళ్లు లేవు ఇక మాలాంటి వాళ్ళు ఈతనేర్చుకోటానికి ఎక్కడ్నించి వస్తాయి చెప్పు?" ఆయాసపడుతూ ఆపింది బాతుపాప. అలాగా పాపం! అనుకుంది కాకి. ఇంతలో సమీపంలోనే ఉన్న "నల్ల" బుస్సుస శబ్దంచేయటం ప్రారంభించింది. ఎక్కడినుంచూడి పడ్డారో మరి నిముషంలో దానిచుట్టూ మూగి 'కాకి' గోల ప్రారంభించారు. "నల్ల" శబ్దం చెయ్యటం మాని రెండు మూడు 'కన్నీటి' చుక్కల్ని రాల్చి నిట్టూర్చింది. "అరె ఇస్స...థూ..." అని తిట్టుకుంటూ ఎక్కడి వాళ్ళక్కడ సర్దుకున్నారు జనమంతా. తిరిగి కాకి, బాతు మిగిలారా ప్రాంతంలో. "అయితే నీకు నీళ్లు తాగాలని ఉందన్నమాట" అడిగింది బాతు పాప. సిగ్గుగా తల వూపింది కాకి. "ఐతే నాతోరా రాయలసీమకు పోయి తెలుగు గంగలో నీళ్ళు తాగొద్దాం."అని ఎగిరింది బాతు. దాన్ని అనుసరించింది కాకి "సీమకుపోదాం నీళ్ళను తాగుదాం ఛలో...ఛలో..." పాడుకుంటూ.

—కె.జె. ప్రమిద
(రాయచోటి)

*స్రవంతి నెం: 13లో ఈశీర్షికలో ప్రచురించిన కథకి రచయిత శ్రీ ఎస్. వెంకట్రామిరెడ్డి పెట్టిన పేరు: రాతిపూజ*

"పుట్టి ఏభై ఏళ్ళు, రచయిత్రిగా పాతికేళ్ళ అనుభవం - రాసినవి ఓ మూడు వందల కథలు, పాతిక నవలలు. ఇప్పుడున్న ట్రెండ్‌తో పోటీపడే ఓపిక, ఉత్సాహం లేక రాయడం తగ్గించుకున్నాను." మనసులో ఉన్నది ఉన్నట్టు తేటతెల్లంచేసిన ప్రముఖ రచయిత్రి శ్రీమతి డి. కామేశ్వరి, కథా రచనమీద మాట్లాడుతూ "రచన అన్నది కేవలం కాలక్షేపం కోసంకాక ఓ ప్రయోజనం ఉండాలని ఆశిస్తాను. అకారణంగా ఎక్కువ ఆనాడూ రాయలేదు, ఈనాడు లేదు" అన్నారు.

ఈనాటి రచయిత్ర(త్రు)ల నుద్దేశించి ఆమె "ఈనాటి రచయితలు కాసింత వైలన్స్ తగ్గిస్తే (రచనల్లో సుమా !)బావుంటుందేమో ! కథ, కథనంలో మంచి శిల్పం కనబరుస్తూ ఓ విషయం క్షుణ్ణంగా శోధించి, పరిశీలించి రాయాలన్న తపనతో రాయడం ముదావహం !" అన్నారు.

"రచయిత్రుల శకం ముగిసి, రచయితల శకం ఆరంభమైంది-సంతోషమే !" అంటూ మార్పుపట్ల తన సంతోషాన్ని ప్రకటించారు.

పాఠకులూ మరి మీరూ... కథల్ని చదివి సంతోషించండి !




## ఎత్తుకు పై ఎత్తు

చెప్పా చెయ్యకుండా కుటుంబ సమేతంగా విచ్చేసిన వినయమూర్తివైపు విస్మయంగా చూశాడు అతడి మామ ఆనంద రావు. ఆనందరావు ఓ హైస్కూలు ఉపాధ్యాయుడు.